కాలు విరిగిన సుమిత్రకు రెండు గుళ్ళు! సుమిత్ర శవానికి పూలజల్లు, ఆత్మ శాంతికి ప్రార్థనలు, బోలెడు ఖరీదైన సానుభూతి! హృదయం తప్ప అన్నీ వున్న గొప్పవాళ్ళ గొప్ప సానుభూతి ప్రదర్శన!

# సుమిత్ర

శివాజీ



కావడానికి మహానగరమే! కానీ పిల్లాడు కాయితంమీద పెన్సిల్‌తో గీసినట్టు ఆ రోడ్లు! అంతకన్నా చిత్తం వచ్చినట్టు అడ్డు ఆపూలేని ఓ కారు- పేరు ఇంపాలా లాటిదే. కారుకి ఇంపు సొంపు వున్నాయి. కానీ మనో వేగంలా ఒకటే ఉరుకు. ఆ కార్లో కెమెరా ముందు నటుడిలా బిర్ర బిగుసుకుపోయిన జత....

"ప్చ... సుమికి ఇలా జరుగుతుందని ఎవరూహించారుగనక? ఆ ఫోను మాత్రం విరగ్గొట్టాలనిపించింది. వెధవ కబుర్లు."

"యేస్.... పైగా వెధవ వాయిస్ ... ఆ బోడిడాబు వీషూను...."

"అవును అదేదో చెప్పినట్టు స్టింకింగ్ హోగ్."

"ఆఫ్ లాష్ట్ సార్ట్.... ది లాష్ట్ థింగ్ ఐ కేర్."

"మరే....మరే...."

కారు ఎదర, వాడిపో నక్కర్లేని ప్లాష్టిక్ పువ్వులాటి భవనంలోకి సున్నితంగా ప్రవేశించి వూరుకుంది. వారు రథం దిగారు. అతను టక్, ఆవిడ చీర, డ్రైవర్ క్యాప్ సర్దుకున్నాడు.

అప్పటికే ఆ యింట బోల్డుమంది చేరడం అయింది.

వీళ్ళని చూసి "ఓహ్ కమాన్" అన్నారు ఆ యింటి తాలూకు అసలు యజమాని. (సిసలు యజమానురాలు సెట్సు వెళ్ళేరు గనక) మోహన్‌బాబు. జె. మేకప్ చెరక్కుండా జాగ్రత్తగా కంటతడి తుడుచుకున్నారు. రిటైరింగ్ వయసాయనదని పందెంవేసి లాభం లేకపోయింది బోల్డుమందికి. అంతు దొరకదు.

"ఇట్స్ రియల్లీ ఎ షాక్.... అరె.... నొ....నొ.... మీరలా ఇదవకూడదు...." అనికూడా అన్నారు ఇప్పటి ఇతను కారులోంచి దిగిన దత్తు....

దత్తు తన సొత్తు కాలుని సుతారంగా నొక్కగా....

"ఒహ్.... ఫోనొస్తే నాచురల్‌గా నేను. బట్ వాటే న్యూస్! సుమికేం జరిగింది? చ్చ....చ్చ.. గాడ్.... మీరే అలా ఐపోతే చిన్నవాళ్ళం మా మాట ఏమిటి? (స్టాక్) అంది దత్తు సొంతం సొత్తు రమాదేవి (రెమీ) అదే కార్లో దిగినావిడ.

ఆ పూట సుమిత్రని గురించిన స్టాక్ ఎక్స్‌ప్రెషన్లు ఆ యింట అందరినోట ఊరాయి.

అదే యింట ఓ గది. పూసల కర్టెన్ తొలగించుకుని జగ్‌దీష్ లోనికొచ్చాడు. (కల్‌కటా లేక కలకత్తాకు చెందిన వ్యక్తి) ఎదర సునంద.

ఆవిడ లిప్టిక్ పెదవులకి మాత్రం ఎక్కువ చిక్కురానీలేదితను.

"సునీ.... ఈ షాట్ తీసుకో.... బాధపడకు. పూర్ సుమిగురించి.... టేక్ ది షాట్ అండ్ స్లీప్ ..."

"నాన్సెన్స్.... నేనేకాదు.... నాన్నగారు ఎంత ఫీలవుతున్నారో తెలుసా?... "

"అందుకని నువ్వేడుస్తావా? వుయ్ వాంట్ సుమి (సుమిత్ర(ట)బాక్.... బాధపడి ఏం చెయ్యగలం? టేక్ ఇట్...."

"వుయ్ కాంట్ లీవ్ హర్ లైక్‌దట్ ప్చ...."

సీసాలు, సోడాలు అవతలుంచి, ఆ ఇంజెక్షన్ తీసుకున్నారు. చీర మడతల్లు నలక్కుండా మెత్తని సోఫామీద పువ్వులాటి తన శరీరాన్ని సుతారంగా పారేసుకుంది. మత్తుకోసం, నిద్రకోసం సుమీకి దూరంగా సునీగారు.

ఇవతలి గది,

గడియారం మూలిగింది.

ఇంటిల్లిపాదీ బోలెడు దుఃఖిస్తున్నారు శక్తివంచన లేకుండా.... అక్కడికీ కన్నీరొలక నీకుండా ఎన్నో సీసాలు, సోడాలు కాపాడాయి.

"అన్నట్టు ఆ-వె ..డాక్టరు పీసుగు తగలడ్డాడా? యూస్‌లెస్ స్టుపిడ్ ఆఫ్ లాష్ క్రైండ్.... దట్.... ఎవ్రీబడీ లాస్ సుమిత్ర .... నోవన్ అండర్‌స్టాండ్స్ హర్.... ఆ గదిలో అది ఎంత సఫరౌతోందో ఎవరికైనా తెలుసా? టు దట్ ఫిల్త్రీ ఐడియ "

"సి....ఇఫ్ యూ కెన్ షటప్....సరిగ్గా వారం క్రితం సుమిత్రని చూడ్డం గొప్ప లక్ ఒహ్ ..."

"అన్‌ఫార్చ్యునేట్. ఇటువంటి హారిబల్ స్విష్. స్విష్ వేపన్‌లో ఆ మెలాడ్రమెటిక మూడ్....యా....మందు ఖాళీ చెయ్యి....గ్లాస్ ఇలా తే...."

"యూనో-ఐలవ్ సమీ-బట్ ఐ హేట్ ఓల్డ్ టా వ రి న్ ఒహ్ హౌ ఐ డెస్పైస్ ఇట్!"

"ప్. ఆ ఓల్డ్‌టావరిన్ వలే సుమిని మర్చిపోగలుగుతాం! యూషీ నోడా ప్లీస్."

తోటలో గులాబీలు గుచ్చి ధండ చేసే కోటయ్య (గార్డినర్!) పరుగు పరుగున వచ్చి తలుపుతీసి అయ్యగారికేసి చూశాడు.

"బాస్టర్డ్! నీకు సివిక్ సెన్సులేదు.... ఐ ఎస్టీమ్ యు మోర్ దేన్ ఎ పిగ్.... సుమిత్రకి దండ గుచ్చరా అంటే ఎందుకిలా తగలడ్డావు?

"నోనో బాబాయిగారు. హీ ఇస్ అవర్ ఎ. జి. గార్డినర్....నా....మన తోటమాలి గార్డినాల్!"

"డాక్టర్‌బాబు గారొచ్చారండి."

"ఒహో....లోపలికి ఏడవమను."




"షాలిమార్"లో ధర్మేంద్ర, జీనత్‌అమన్,

(మధ్య జయమాలిని నృత్యం)

# లేక, "ఒన్-టూ-త్రీ చా, చా చా...."

'క్రిష్ణా-షా కీ రంగీన్ హంగామా ..' అంటూ రేడియో సిలోన్ వూదరగొట్టేయడం మీకు తెలియందేమీకాదు. సినిమా విడుదలక్కు పూర్వమే లక్షలకొద్దీ ఈ నవల కాపీలు అమ్ముడై పోయాయనీ, L. P. రికార్డులు వేలాదివేలు సేలై పోయాయనీ ప త్రి క లు హ డా వు డి చేసినై. "Panavision, 70 M M, స్టీరియో ఫోనిక సౌండ్, ఇంటర్నేషనల్ సస్పెన్స్ కేపర్ మూవీ" అంటూ రెండు రకాల కవర్లు వేసుకుని విడుదలైంది - పాలిడర్ సంస్థ ద్వారా ఈ రికార్డు. దీన్లో మొత్తం 10 నెంబర్స్ ఉన్నాయి. అన్నిటికంటె హిట్ అయింది 'ఒన్-టూత్రీ-చా, చా, చా' పాడినావిడ ఉషా అయ్యర్. ప్రస్తుతం ఉషా- ఉతప్ (Usha - Uthup). ఆర్. డి. బర్మన్ దీన్లో విదేశీ ప్లస్ దేశవాళీ సంగీత మిశ్రమాల్ని విన్పించడం గమనించే ఉంటారు. సెన్సార్ సర్టిఫికేట్ చూపించిన వెం ట నే. "చా, చా, చా" బీ ట్ తో — ఈ పాటతో ప్రారంభమౌతుంది "షాలీమార్" చిత్రం. దీన్లో ఆర్డీ బర్మన్ చేసిన గ మ నిం చ ద గ్గ విషయమేవిటంటే - లతా, ఉషా, ఆషా, కిషోర్, రఫీ, కిట్టూ - ఈ ఆరుగురికీ ఒక్కొక్క పాటే కేటాయించేడు. మిగిలినవన్నీ ఇన్‌స్ట్రుమెంటల్ నెంబర్స్. ఈ "చాచాచా" పాటకి ఆనంద్ - బక్షీ లిరిక్స్ రాసేడు. దీన్లో హిట్ అయిన మరోపాట "హమ్ బేవఫా, హర్‌గిజ్ నథే"-కిషోర్ అండ్ కోరస్, ధర్మేంద్ర మీద చిత్రీకరించబడింది. 70 ఎమ్. ఎమ్. తెరమీద ఏ భావం వ్యక్తం చేయకుండా హీరో పాడుతుంటే, పిక్చరైజేషన్ చాలా పేలవంగా ఉన్నట్టు ఫీలవుతాం. దాన్లో "కోరస్" పాట సీరియస్‌నెస్‌కి దెబ్బ కొట్టిందనిపిస్తుంది. ఇదేపాట మరోభాగం రెండ సైడు ఆఖర్న రికార్డు చేయడం జరిగింది. మొదటి సైడు నాల్గో నెంబరు— "కౌంటెస్— కేసర్"— మ్యూజికల్ నెంబర్. "సిల్వియామైల్స్" (Sylviamiles) కౌంటెస్‌గా నటిస్తుందీ చిత్రంలో. ఈమె "షాలిమార్"ను చేజిక్కించుకునే ప్ర య త్నం అంతటినీ 9— చానెల్ టి. వీ. ద్వారా రెక్స్ - హారిసన్ బృందం గమనిస్తుంటుంది. అప్పుడు తెరవెనుక సంగీతంగా ఆమెచేసే వివిధ నాట్యరీతులకు-ఈ రికార్డు విన్పిస్తుంటుంది. అయిదోపాట రఫీ&కోరస్ పాడిన "నాగదేవత" అనేది. మధ్యలో చచ్చిపోయాడనుకున్న షమ్మీకపూర్, చివర్న లేచొచ్చి ఈ పాటకు పూనుకొంటాడు. రెక్స్‌హారిసన్ భటుల శవాల్ని ఊరేగిస్తూ అంత్యక్రియలు జరిపించేటప్పుడు పూనకం వచ్చినవాడిలా పాడతాడు షమ్మీకపూర్ రెండోసైడు మొదటి పాట - లత పాడిన "ఆయినా వహీ రహతాహై" - కి ఆనందబక్షీయే లిరిక్స్. నీట్ అండ్ నీట్‌లీ పిక్చరైజ్డ్ ఆన్ "జెన్నీ బేబీ." తర్వాతి పాట-"బేబీ లెట్స్ డాన్స్ టుగెదర్" - పాడినావిడ "కిట్టూ" అట! సిన్మాలో ఈ పాట రికార్డ్ ప్లేయర్ మీద విన్పడుతుంది — జీనత్ అమన్ వేయగా. తర్వాత "రొ మాం టి క్ థీ మ్" అనే మ్యూజికల్ నెంబరూ, ఆనక ఆషా భోంస్లే పాడిన "మేరాప్యార్ - షాలీమార్" అనే టైటిల్ సాంగూ పొందు పర్చబడ్డయ్. ఇంత హడావుడిగా విడుదలైన ఈ చిత్రానికి సంగీతం అంత హడావుడిగా లేదనే చెప్పాలి. కోరస్‌లు పెట్టి "హుర్ హుర్"లూ. "కబా చీకా-కసుమాకా" లాంటి అవేవో భాషాపదాలూ పెట్టి నానా గంద్రగోళం చేసేడు ఆర్డీ. బర్మన్. "నాగదేవత" అనే పాటలో మ్యూజికల్ బిట్స్‌లో పాత 'జూయెల్ థీఫ్' వగైరా చిత్రాలలోని సంగీతం రిపీట్ చేసేడు ఆర్డీ బాస్. దీన్లో ఇంకా జాన్ సేక్సన్, ఓ. పి. రాల్హన్, ప్రేమ్‌నాథ్ వగైరాలు నటించారు. మన దేశవాళీ తార జయమాలిని 'నాగదేవత' పాటకు నృత్యం అందిస్తుంది. రకరకాల చప్పుళ్ళు వినడానికీ. రైఫిల్ కాల్పులు. హడావుడి చూడ్డానికీ ఈ సినిమాని ఓ సారి బ్లాక్‌లో కొననవసరం లేకుండా ఫ్రీగా వున్నప్పుడు చూడొచ్చు. ఫిబ్రవరి 16 నుండి విశాఖ జగదాంబలో విజయవాడ అప్సరలోనూ విడుదలయిందీ చిత్రం.

—మ్యూజికల్ రివ్యూ:
"రిషి&కృష్ణా అండేవ్"



తెనాలిలో శ్రీ నటరాజ కళాసమితి వార్షికోత్సవ సందర్భంగా వేదికపై ఆసీనులయినవారు ప్రఖ్యాత దార్శనికులు శ్రీ సంజీవదేవ్, కళాప్రపూర్ణ శ్రీమతి లత, ప్రముఖ నాటక, సినీ రచయిత ఆచార్య ఆత్రేయ

"తగలడమను."

"నువ్వు అవతలకి చావు."

అతను అవతలకి విరగడై ఏడిచాడు. డాక్టర్. వె. వచ్చారు చక్కని చుక్క నర్స్‌తో బాటు.

(ఐవిష్ ఐవజ్ ఎ పేషంట్)

"హ హలో.... వేరీస్ సుమీ?" అన్నాడు డాక్టర్.

కంట తడితో బాబాయిగారు (మోహన్ బాబుగారు లేక ఇంటాయన) లేచారు.

"ఒహ్ ఏవిటండీ మీరు మరీ" అన్నాడు డాక్టర్.

"జబ్బుచేసి సఫరౌతుంటే ఎలా చూడ్డం? పువ్వుగదా అని వాడిపోయినా దావలేం గదా," అన్నారు శ్రీ మోహన్‌బాబు.

"డోంట్ బీయె పొయెట్ ఆర్ ఎ ఫిలాసఫర్."


"బట్ సరస్లీ నాట్ ఎ సెప్టిక్?"

"సారీ.... నేను మదన్‌రావుని డాక్టర్నీ ఆ గ్లాస్ అక్కడుంచి నన్ను ముందు సుమిత్ర దగ్గరికి తీసుకెళ్ళండి."

వెళ్ళారు.

* * *

భారత కాలమాన ప్రకారం చక్కదనం 5గం॥ 5ని॥. ఆ బంగళా




చెప్పడం అంటే క్షణం నా ఒటి వాడికి ఎడిటోరియల్‌ని పాట అనుకుని పాడబోయినట్లు.

సినీ తారల్లాటి కార్లు- కార్లలాటి సినీ తార అపదలచి మానేసిన ఆడ మనుషులు అప్పటికే పోగయి సౌఖ్యంగా ఖంగారు పడుతున్నారు. తెరా తెర తొలిగాకా తాగి తొంగున్న నటుడి కోసం హడావుడి పడే డైరెక్టర్‌లా పాసింజరు ప్రయాణీకుడిలా చిరాకుపడిపోతున్నారు మోహన్ బాబు. వారం ఒక్కవారం గడిస్తే ఒక్కగానొక్క

లుసు ఫిలడల్ఫియా వెళుతుంది. జగ్దీష్ స్యాబాలో కాంట్రాక్ కోసం పోతాడు. వినయ్ కుమార్, సోమేష్ (కాష్‌బిష్)లు పిలిస్తే గంగవెర్రు లెత్తుతారు. తను (మోహన్‌బాబు) ఒక్కడూ బంగ్లాలో అందుకే ఆయన దిగులు వీరిగురించి కాదు.

సుమిత్ర గురించి!అవును....సుమిత్ర ... తనతో సరదా ఆట పాట ముద్దు ముచ్చట. గమ్మత్తులు.... సైగా తోగు.... మా ... శరీరం. సంపాళింపువున్న సుమిత్ర ఆ యింట "అందరి ప్రేమకీ నోచుకుంది" (స్లాక్) ... ఈలపాటలా సాగిపోతున్న ఆ యింట. సుమిత్ర సంతాన ప్రాప్తి కోసం తపస్సులు చేసున్న ఆ యింట. అందరి నోయి తీర్చబోయిన వేళ —"సుమిత్ర జీవితంలో పెను తుఫాను ఆశలు అడుగంటేలా (స్టాక్) సుమిత్ర(త్ర) కాలు విరగడం!! ఐనా దీనికీ. సంతాన ప్రాప్తికీ సంబంధం ఎమిటీ? దానికి లోటు రావడం .! ఎంత నుంది దాక్టరు. ఎన్ని డాక్టర్లు ఎన్ని సీసాలు ఎంత ఖర్చయినా ఉపయోగంలేక పోవడం ఆఖరికీ రోజు ఇలా....

అందరూ సుమిని చూసివస్తున్నారు. సుమి నిద్రలో వుంది. కొంతమంది సుమిని చూసి బాధ పట్టలేక చిన్న చిన్న సీసాల లోనిదీ + పెద్ద మూరెడు సీసాల లోనిదీ విదేశీ బాధా నివారిణీలని కలిపి మొత్తంగా సేవిస్తున్నారు.

ఆజ్ఞానుసారం కోటయ్య. రమణయ్యలు రెండుమూడు సోఫాలని లాన్‌లోకి మోసుకొచ్చారు.... బంగళా కుడివైపు తోటలో వేశారు.

తళతళలాడుతూ హుషారుగా వుయ్యాల వూపులా వచ్చి ఆగిందో జర్మనీ కారు

ఈ దేశ జనాభాలా విపరీతంగా పెరిగి పోయిన ఓ మహాకాయం డోర్ తెరుచుకుని ఇవతల పడింది. అల్లాడిన్‌కి ప్రత్యక్షమైన దూతలా! అంతా విలబిలమంటూ ఆయిన్ని విష్ చేశారు. ఆయన నోటినుంచీ

ఇంత అమెరికన్ పొగ. దాని తాలూకు సిగరెట్ చేయి. యాపత్తు వీర్ని విష్ శాయి. మోహన్‌జీ ప్రక్కనే సోఫాలో కూరుకుపోయారు.

"వాట్ జీ ఆర్! (జార్జి ఆర్. అయ్యర్) ఎంత సేపిలా వైట్ చెయ్యడం నీ కోసం? ఇవతల మేను అవతల సుమిత్ర.

"ఓహ్ యూ..టాంబాయ్! కన్నీళ్ళేమిటి? సీ. ఐహావ్ కిమ్ అమ్ రెడీ "

"అంతా సిద్ధం అయ్యారు

ఒ నొక గావుకేక. "దర్గా సింగ్! గెట్ సుమి."

కొది నిముషాల్లో సుమి నీరసంగా, ఎండిపోయి వచ్చింది... సమస్తమైనవారు కొబాయ్ ఇంగ్లీషులో బాధపడి. హిందీ చిత్రాలలోలాగ (సెన్సార్ ఇబ్బందిచేత) సుమిత్ర చెంపని ముద్దెట్టుకున్నారు.... ఎవరు త్రాగ గలిగింది వారు త్రాగింప బడ్డారు సుమి(త్ర)కి ఒక్క గాస్ మిల్క్.. పాలు ఇచ్చారు.

మోహన్‌బాబు. జి ఆర్. మేరు పర్వతానికీ అవతల కొద్ది దూరంలో మిగత ప్రేక్షకులు చేరారు

"సలామ్ ఖాన్ "

గద్దింపుకు ప్రతి చర్యగా ఆ సాయిబు గారు అందరికి దండలూ, పూలు అందించాడు అక్షతల్లా.

మోహన్‌జీ సెడ్ "చూడండి....మనం బాధని మర్చిపోవాలి ఇవ్వాళ్టితో.... అది మనకే గనక న్యూస్ రిపోర్టర్లనీ పిలవ నక్కరలేదు.... "నిరాడంబరంగా, సాధారణంగా జరిపేద్దాం."

రెడీ ఐన మేరు పర్వతంగారికి సలామ్ ఖాన్‌గారు కార్లోంచి తీసిన ఫస్ట్ అమెరికా సరుకు నిగనిగలాడే తుపాకీ అందించాడు. సినిమాల్లో ప్రియుడు తుమ్మచెట్టున గులాబీ పీకి ఇచ్చినట్టు.

తుపాకీని ఆయన అటూ ఇటూ చేశారు.

"ఓకే!"

"యస్"

"జస్ట్"

అంతా ఆంగ్లంలో ప్రార్థించేరు.

"యస్"

"ఢమేల్!".... "ఢమేల్!"

సుమి(త్ర)(ట) తలవాల్చేసింది.... ప్రాణం పరుగు లంకించుకుంది.

"యస్.... గెట్ కెమెరా "

"యస్ చెప్పాలా? ఉప్పు.సార్ట్.. ఎ పేగ్ ఆఫ్ ఇట్ విరుడు వెస్"

"స్లో..స్లో టేక్ కేర్ టు రిమూవ్ హర్ డెడ్ యూ స్టుపిడ్ రమణయ్యా"

"వెల్ యస్. ఒన్ బైదస్ పూలు వెయ్యండి జస్ట్ లైక్ దట్.."

"గెట్ మి సోడా. బాటిల్స్. ఆల్‌దట్"

సుమిత్ర నాలుగుకాళ్ళు పట్టరుని ఎ వేరు బంట్రోతులు.. నాలిక ఎప్పటికంటే కింకి వేలాడుతోంది" కొంచెంకూడా మెరగ లేదు

గుంట అడుగున సుమి పైన ఉప్పు. పూలు ఆ పైన బోలు కాష్లీ బాద బాటిల్స్ ప్ప్ ప్ప్...

## వెన్నెట్లో మేఘాలు

వెన్నెట్లో మేఘాలు
తారట్లాడుతూన్నపుడు
అరవిచ్చిన మొగ్గల్లో అందాల్ని
ఆత్రంగా జుర్రేసుకుంటున్న
తుమ్మెదల్ని
సిగ్గుపడుతూ మబ్బుల్లోకి
తప్పుకుంటూ
తొంగి తొంగి చూస్తున్న జాబిల్లి
నిజాల్ని మింగేస్తూ
అందాన్ని తనూ ఆరగిస్తూ
తుమ్మెద రెక్కల్ని
జోకొడుతూంటే
వసంతంలో శరత్తుని
ఆకాశ హర్మ్యంలోంచి
అవలోకిస్తున్న
ఆ దేవుడు నిమిత్తమాత్రుడై
నిమీలితంగా వుండిపోయాడు
దేశం సశ్య శ్యామలంగా వుందని
సంధి రోగిలా అప్పుడప్పుడు
అంటున్నాడు.

— సర్వజిత్

ఏటేటా శ్రీరామనవమికి
సీతారామ కళ్యాణం!
ఈ యేడు శ్రీరామనవమికి
సాహిత్యలోకాన
"గిరిజా కళ్యాణం"
యద్దనపూడి సులోచనారాణి
సృష్టి!
CSD వారి సమర్పణ
వెల 12 రూపాయలు
విడుదల తేదీ:
5-4-1979

1978 సంవత్సరపు మేటి పుస్తకం 'అభిశాపం' రచయిత్రి
యద్దనపూడి సులోచనారాణి నూతన నవల
గిరిజా కళ్యాణం
ప్రచురణకు పూర్వమే, అంటే 5-4-79 లోపు ఆర్డరు యిస్తే 11రూ లకే లభిస్తుంది 10రూ లక్రింది చిరునామాకి M.O.చేస్తూ M.O కూపనులోనే ఆర్డరివ్వండి పుస్తకం విడుదల కాగానే 1రూకి వి పి పెట్టి పంపుతాం. 5-4-79 తర్వాత ఈ సదుపాయం వుండదు అప్పుడు పుస్తకం తెప్పించుకోవాలంటే పుస్తకం వెల 12 రూ లకే కాక పోస్టేజీ ఖర్చులకి మరో 2-50 కూడా పంపవలసి వుంటుంది కాబట్టి ఈ ప్రత్యేక సదుపాయాన్ని వెంటనే ఉపయోగించుకుని రూ 3-50 ఆదా చేసుకోండి!

ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్ రాష్ట్రపతిరోడ్ సికిందరాబాద్-500003